# 24th NTR Vardanthi Celebrated at Dravidian University

తేది: 18.01.2020

నందమూరి తారకరామారావు 24వ వర్ధంతి సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద సభను నిర్వహించారు. శనివారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు, కులసచివులు ఆచార్య టి. అనురాధ గారు ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు తెలుగు చలనచిత్రాల్లో అనేక పాత్రల్లో నటించి కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారని అన్నారు. ద్రావిడ భాషలకు, ద్రావిడ ప్రాంతానికి దేశ, ప్రపంచ స్థాయిలో వన్నె తేవడంతో పాటు ద్రావిడ భాషలపై పరిశోధనలు జరగాలన్న ఉద్దేశంతో ద్రావిడ విశ్వవిద్యాలయ స్థాపనకు పూనుకున్నారని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి, చదివే ప్రతి ఒక్క విద్యార్థి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి వర్శిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వర్శిటీ కులసచివులు ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... తారకరామారావు గారి నుండి క్రమశిక్షణ, సమయపాలన వంటి మంచి అలవాట్లను అధ్యాపకులు, విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.







